

"నాకూ మానవత్వం ఉంది"

గొల్లపూడి రాజ్యలక్ష్మి

"ఏమిటట్లా చూస్తున్నావు ?" అడిగింది కస్తూరి.

"ఎట్లా ?"

"అదోకలా – కొత్తగా...వింతగా..."

"నాకళ్ళకెప్పుడూ నువ్వలాగే కనిపిస్తావ్ కస్తూరీ !"

"అంటే ? నేను పరాయి వ్యక్తినా ?"

"కాదు, నా ప్రాణానివి ధ్యానానివి"

"ఇంకానయం. పానానివి అనలేదు"

"అవును...పానానివి కూడా. నా కళ్ళతోనే నిన్ను తాగేస్తాను."

"ఇంకా ?"

"ఇంకానా ? నా హృదయాన్ని మెత్తగా తాకి నిలువెల్లాపాకిన మధురానుభూతివి. నా జీవ చైతన్యానివి."

"అంతటితో ఆపు నీ పైత్యం !"

"నన్నాపకు...నిన్నిట్లా నాలో నింపుకోనీ!'

"హాయ్ రావ్... నిజంగా నీ కివాళేదో అయింది !"

"అవనీ...నాకేది సుఖంగా, ఆనందంగా

పుంటే అది చేస్తాను...ఇప్పుడు నిన్నిట్లా చూడడం నాకిష్టంగా ఉంది !''

''నన్ను రోజూ చూస్తూనే ఉన్నావుగా !''

''నిజమే...అయినా నాకింకా ఇది కలకాదు కదా ! అన్న భ్రమ వీడడంలేదు''

''గిచ్చనా ?''

''ఏయ్...కొంటే...''

''లేకపోతే ఏమిటి చెప్పు ? నన్నొదులు అన్నం మాడుతున్నట్లుంది.''

''పోనిద్దూ, మాడనీ...ఏది శాశ్వతం ?''

''అలాగా ? అయతే నేను మాత్రం శాశ్వతమా ?''

''కస్తూరీ !''

''ఓ...సారీ...సారీ అన్నానుగా. ఊరుకో చైతూ...మానాన్నవుకదూ ! అట్లా చూడకు.. ఆ చూపుల్లో ఏదో శూన్యం నన్ను భయపెడుతోంది...ప్లీజ్...!''

''అట్లాంటి మాటలెప్పుడూ రానీకు కస్తూరీ ! నువ్వులేని నన్ను ఊహించలేను. కావాలంటే నన్ను చంపెయ్యి. సంతోషిస్తాను... ఇట్లాంటి మాటలకంటే...అదే నయం.''

''అబ్బ ... ఏదో సరదాకు అన్నానులేవోయ్. అంత సీరియస్‌గా తీసుకుంటావెందుకు ? అయినా ... కాన్పు ఆడదానికి మరో జన్మ అంటారు కదా !''

''అందుకే మనకు పిల్లలు వద్దు అన్నాను. నాకు నువ్వు, నీకు నేనూ చాలు. డాక్టర్ దగ్గరకు పోదాం అంటే ఏమన్నావ్ ? 'మైదానం' లోని అమీర్‌లా కర్కోటకుడిగా మారకు... అట్లాంటి ప్రేమని సహించను'' అన్నావు. నోరు మూసుకున్నాను !''

''మంచిపని చేశావు ... ఇప్పుడూ అదే పని చెయ్యి కాసేపు. నా మాటలు పూర్తిగా విను. నాకు నువ్వు, నీకు నేనూ కావాలి నిజమే ! కానీ నా తృష్ణ అంతటితో ఆగనంటోందే ! చిన్ని చిన్ని పాదాలు, చేతులు, బోసినవ్వులు, ఎంత అందంగా ... శాంతిగా ఉంటాయి. ఆ ఆనందం నాకు కావాలి చైతూ ! నాకు మొదటినుంచీ పసిపిల్లలంటే ఇష్టమని నీకు తెలుసుగా !''

''అయితే నువ్వు బిడ్డలకోసం.. నన్ను...?''

''ఛీ నోర్మూయ్ ... దానికోసం నీవెంట రానక్కర్లేదు ! ఎవడికైనా కనొచ్చు.''

''కోపమా ? నా కస్తూరీ... నీ దాసుడిని క్షమించు. నాకోసం ... నువ్వు మీ వాళ్ళను వదలుకొని ఇంతదూరం నాతో వచ్చావు ... నా ప్రాణమా !''

''ఈ మాటల గారడీతోనే నన్ను బుట్టలో వేసుకున్నావు !''

''... ... ...''

''ఏమిటది ? అటూ ఇటూ వెదుకుతున్నావు ?''

''నిన్ను ఏ బుట్టలో వేశానా ? అని.''

''ఏడ్చినట్లే ఉంది జోకు కానీ, అదిగో అన్నం మాడువాసన !''

''ఇదెక్కడి పిడకలవేట మధ్యన ? ఛలో హోటల్‌కి !''

''ఇంకేం ప్రోగ్రాం లేదా ? ఇవాళ ఆదివారం కదా !''

''వద్దమ్మా...నా చిట్టితల్లి అలిసిపోదూ? నీ తెల్లని పాదాలు ఎర్రగా కంది, తనూలత వాడి...చెంపలు...చెంపలు...''

వాయించనా ?''

''ఏయ్ ... నేనెవరిననుకున్నావ్ ? నీ మొగుడ్ని.''

''కాదు. నా ఆత్మవి.''

''కస్తూరీ !''

... ...

★ ★ ★

''ఏయ్ మొద్దూ నిన్నే ?''

''ఊఁ !''

''ఏమిటి ఆలోచిస్తున్నావ్ ?''

''ఏం లేదు...''

''ఏదో ఉంది...దాచేస్తున్నావ్ !''

''అబ్బ లేదన్నాగా !''

''చెప్పవూ ?''

''ఏముందని చెప్పను ?''

''నేను చెప్పనా ?''

''చెప్పు ?''

''అమ్మ గుర్తొచ్చింది కదూ !''

మాట్లాడలేదు కస్తూరి.

''అవును... ఆడవాళ్ళ కిట్లాంటి సమయంలో తల్లి దగ్గరుండాలని ఉంటుందట''

''నాకా అదృష్టంలేదు. పోనీయ్ !''

''ఒకపని చేస్తే ?''

''ఏవిటది ?''

''మనిద్దరం మీ ఇంటికెళ్దాం.''

''ముఖానే తలుపులు మూసుకుంటారు.''

''నిన్నీ పరిస్థితిలో చూసికూడానా ?''

''మానాన్న స్వభావం నీకేం తెలుసు ? నన్నిపాటికి చచ్చినదానితో జమచేసి ఉంటాడు.''

''మీ అమ్మ ?''

''ఆయన మాట కాదని అనలేదు.''

''వాళ్లకు నువ్వొక్కదానివే కదా ! అయినా అంత నిర్దయులా ?''

''అందుకే ఆ కఠినత్వం...నాపై ఏవేవో ఆశలు పెట్టుకున్నారు. ఎంతో గొప్ప మొగుడ్ని తేవాలనుకున్నారు. వాళ్ళ ప్రాణాలన్నీ నాపైనే నిలుపుకున్నారు మరి !''

''నేనెంత పాపాత్ముడిని ! వాళ్ల ఉసురు పోసుకున్నాను కదూ !''

''ఏమ్మాటలవి ? నేను నిన్ను వలచి వచ్చాను చైతూ ! వాళ్ళు నాకెన్ని సుఖాలు కల్పించుకాక, అవన్నీ నీతోడి జీవితాన్ని తెచ్చి ఇవ్వగలవా ? నాకు అవన్నీ నీ మనసులో కన్పించాయి. ఆ సంపద చాలునాకు !''

''కానీ...నీకు నీ తల్లిప్రేమను దూరం చేశాను !''

నువ్వేం చేశావ్ ? వాళ్ళే చేసుకున్నారు.''

''నేను నిమ్నజాతి వాడిని. వాళ్ళట్లా ద్వేషించడంలో వింత ఏముంది ? ''

''అట్లా అని నీ ముఖం మీద రాసుందా? మరొకసారి జాతి పేరు ఎత్తకు.''

''జీ...హుజూర్.. ప్రస్తుత కర్తవ్యం?''

''నాలాంటి వాళ్ళకు హాస్పటల్సేపుట్టిళ్ళు ''

''కస్తూరీ...నా బంగారం... ఎన్ని బాధలు నీకు.''

'' అసలు బాధపడడానికి ఇంకా పదిరోజులు టైముంది సార్... ప్రస్తుతం హేపీగా నిద్రపోండి. గుడ్ నైట్ ! ''

★ ★ ★

''డాక్టర్ ! నా కస్తూరికెట్లా ఉంది ? ఆమె బ్రతకాలి డాక్టర్. బ్రతకాలి. . ఆ పిండం



పోయినా సరే... ఆమె నాకు కావాలి. డాక్టర్ ప్లీజ్...''

''డోంట్ వర్రీ చైతన్యగారూ! వీలైనంత వరకూ ఇద్దర్నీ బ్రతికించడానికే ప్రయత్నం.. మీరట్లా కూర్చోండి గొడవ పెట్టక !''

''ఇది గొడవా? ఘోష... నా ఆత్మ ఘోష డాక్టర్... మీకు అర్థం కాదు...''

''ఎందుకు కాదు ? భార్య ప్రసవించేటప్పుడు ప్రతి మగాడు ఇవేమాటలు మాట్లాడుతాడు తెలుసా ?''

''కానీ... ఆమె నాకు భార్య మాత్రమే కాదు. నా సర్వస్వం.''

''ఆల్ రైట్... మీరిలా ఎక్సైట్ అవకండి మరి ! మరో అరగంటకి గుడ్ న్యూస్ చెపుతానుగా !'' ఆమె లోపలికెళ్ళింది.

మరో గంట తర్వాత...

కస్తూరి శవం, పొత్తిళ్ళలో పసిపాప చైతన్యకు మిగిలాయి. కుప్ప కూలిపోయాడు చైతన్య.

★ ★ ★

ఎవరు ? ను...నువ్వా ? ఎందుకొచ్చావ్?''

''మీ సొత్తును అప్ప చెప్పడానికి.''

''మా సొత్తా ? ఏదీ కస్తూరి ?''

''ఈ బిడ్డను మిగిల్చిపోయింది.''

''ఏమిటి నువ్వనేది ?''

''కస్తూరి ప్రసవంలో పోయింది !''

''హా ! అయ్యో తల్లీ... కస్తూరీ...ఎంత పని జరిగింది !''

''ఏడవకండి ! ఇంకా మీలో కన్నీరు కార్చే గుండె ఉందని అర్థమైంది.

చాలు... ఇదిగో దీన్ని తీసుకోండి !''

''దుర్మార్గుడా ! నా కూతుర్ని పొట్టన బెట్టుకున్నావ్ ... అభం శుభం తెలియనిదాన్ని ప్రేమలోకి దింపి, మానుంచి వేరు చేశావ్ ! అనుభవిస్తావురా !''

''ఇంతకంటె ఇంకా అనుభవం ఉందా ? సరే మీ కూతురి కూతుర్ని ఉంచుకుంటారా ? తీసుకుపోనా ?''

B.A./B.Com., ఎంట్రన్స్
ఆంధ్రా/ఓపెన్ యూనివర్శిటీ
ఏ విద్యార్హతా లేకుండా 20 సం॥లు నిండినవారు
ఒక్క సంవత్సరములో 'ఎంట్రన్స్' పాసి
B.A./B.Com, ఇంగ్లీషు/తెలుగు మీడియంలో
చదువవచ్చును అత్యున్నత పోస్టల్/ఓరల్
శిక్షణ తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు
తక్కువఫీజు వివరములకు
ప్రాస్పెక్టస్ రు 5/- MO
డైరెక్టర్. ఫోన్: 3803
శ్రీలక్ష్మీ ట్యుటోరియల్స్
రామ్ వంతెన వద్ద, తెనాలి-522201.(A.P.)

తీసుకుపోయి దాన్ని చంపేస్తావా ? ఇటివ్వు !''

''ఇదిగో... కానీ... ఒక విషయం. . దీనికి అయిదేళ్ళు రాగానే నాతో పంపాలి.''

''ఎందుకు పంపాలి ?''

''నా కూతురు కనుక.''

''అయితే...నీ కూతుర్ని నువ్వే పెంచుకో. పో... !''

''సరే. నాకిట్లాంటివి తెలియవు. మీరు కూతురు పోయిన దుఃఖంలో ఉన్నారు. ఆ కూతుర్ని దీన్లో చూసుకుని కొంత ఉపశమనం పొందుతారనుకున్నాను. నా పోషణలో దీనికి ...

''ఒద్దు... ఇట్లా ఇవ్వు.''

''వస్తాను.''

''సాధ్యమైనంతవరను రావొద్దు.''

''ప్రయత్నిస్తాను !''

★ ★ ★

''లీలా !''

''ఆఁ ... వస్తున్నా ! పిల్చారా ?''

''ఈ నానిగాడు చూడు ... సిరా ఎట్లా ఒలకబోశాడో !''

''చంటి వెధవ ! వాడికేం తెలుస్తుంది చెప్పండి. మనమే జాగ్రత్త పరచుకోవాలి ఇట్లాంటి వస్తువులు.''

''నీతులు చెప్పమని కాదు నిన్ను పిలిచింది. వాణ్ని అవతల కీడ్చి ఇక్కడ బాగుచెయ్యి.''

''ఎందుకంత రుసరుసలు ? వస్తూనే ఏదో ఒకటి గొడవ మొదలు పెడ్తారు.''

''ఛీ ... ఇల్లొక నరకంగా తయారైంది ! ఎప్పుడూ సాధింపులు ... సాధింపులు.''

''ఔను ... మీ స్వర్గం కస్తూరితోనే పోయిందని తెలుసులెండి. వందసార్లు గుర్తు చెయ్యనక్కర్లే ''

''మాట్లాడితే కస్తూరి ... కస్తూరి ! ఆ ప్రేమమయి పేరు తల్చే అర్హతలేదు నీకు !''

''ఆమె ప్రేమమయి. నేను దయ్యాలమయిని. అంతేగా మీరనేది ?''

''అనవసర వాదన చేయకు. వీడ్ని తీసుకు అవతలకి పో...''

''పోతానండీ, ఎందుకు పోను ? కానీ ఒక విషయం... నేనేం బలవంతంగా మీ జీవితంలోకి ప్రవేశించలేదన్న సంగతి గుర్తు పెట్టుకోండి !'' నానిగాడ్ని తీసుకుని లీల వెళ్ళిపోయాక కాస్త స్థిమితపడ్డాడు చైతన్య.

వాలుకుర్చీలో కూర్చుని కాస్త రిలాక్స్ అవుతూ, పుస్తకం తెరిచాడు.

అందులో బోసినవ్వులతో, కాటుక కళ్ళు చికిలిస్తూ, పాప !

తదేకంగా చూస్తూండిపోయాడు.

పాపని చూసి అప్పుడే ఆరునెలలయిపోయింది. ఏట్లా ఉందో...రేపు శెలవుపెట్టి వెళ్ళి చూసిరావాలి. పాపను చూస్తుంటే కస్తూరిని చూసినంత తృప్తి కలుగుతుంది ఎందుకనో..'

''ఇదిగో వీడ్ని కాసేపు పట్టుకోండి. నాకు వంటకాలేదు.''

''అక్కడ వొదిలేయ్... ఆడుకుంటాడు.''

''మళ్ళీ ఏవైనా వొలకపోస్తే మీతో అదొకతంటా! ఎందుకొచ్చిన గొడవ? తీసుకోండి !''

''చెప్తుంటే నీక్కాదు ? అక్కడొదిలేయ్! నేను చదువుకోవాలి.''

''ఎందుకట్లా చీదరించుకుంటారు? నానిని నేనెవరికో కన్లేదండి.''

''నోర్ముసుకో ... వెధవ్వాగుడూ నువ్వూనూ...''

''నాది వెధవ్వాగుడు. నా బిడ్డ వెధవబిడ్డ! మీ దృష్టిలో ఆ పాప ఒక్కతే మీబిడ్డ. దానిపై చూపే ప్రేమలో నాలుగో వంతైనా వీడిపై చూపిస్తున్నారా? అస్తమానూ ఆ ఫోటో పట్టుకుని మురిసిపోవడం. వదల్లేకపోతే ఇంటికితెచ్చి పెట్టుకోవచ్చుగా !''

''అసూయతో అయినా, నిజమే చెప్పావు. రేపెళ్ళి ఆ విషయమే మాట్లాడాలనుకుంటున్నాను.''

''అనుకుంటారు...ఎందుకనుకోరూ?దాన్ని ఇంటికి తెచ్చాక నానిగాడి స్థానం ఈ యింట్లో ఏమిటో చెప్పండి !''

''వేరే ఏం చెప్పాలి? పాప తమ్ముడేగా!''

''ఆ మాట మీరు మనస్ఫూర్తిగా అంటున్నారా ?''

''ఏమిటీ పిచ్చిలీలా? నీకూ వాడికీ ఏం తక్కువ చేశాను?''

''ఆ ప్రశ్న సూటిగా మీ అంతరాత్మను వేసుకోండి తెలుస్తుంది.''

''ఊఁ...చాల్లే...''

''ఏం నేనన్నది అంత అప్రియమా? ఒక్కసారంటే ఒక్కసారైనా వాడ్ని దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకున్నారూ?''

''ముద్దుపెట్టుకుంటే నా ప్రేమ ఉన్నట్లా ?''

''అలా అని కాదు. మీ ప్రవర్తన, మాటలు ఆ విషయం రుజువు చెయ్యాలి. సరే వాడిసంగతి వదిలేయండి. నన్ను మాత్రం? పెళ్ళిచేసుకున్నది మొదలు...''

''స్టుపిడ్ లీలా స్టుపిడ్! నన్నెందుకిలా వేధిస్తావు. నాలో చెలరేగే అంతర్మథనం నీకు తెలీదు. నేనెంత చిత్రవధ అనుభవిస్తున్నానో, నీకు అర్థం కాదు''

''ఎందుకు కాదు? మీరు చెప్పేది తెలుగులోనే కాబట్టి బాగానే అర్థం అవుతుంది.

''కస్తూరిని నేను ప్రేమించి, ఆమెకోసం తపించి, నావాళ్ళను నేను, ఆమె తరపువాళ్ళను

ఆమె వదులుకొని కోరి పెళ్ళి చేసుకున్నాం. ఆమెతోటి గడిపిన మూడేళ్ళూ పది జన్మల వరకూ సరిపోయేంతటి అమూల్యమైన అనుభవాల్ని సంతృప్తినీ కలిగించాయి."

"మరి నన్నెందుకు చేసుకున్నట్లు ? ఆ అనుభవంతోనే సరిపుచ్చుకోక ?"

"మధ్యలో కల్పించుకోకు. పూర్తిగా విను."

"ఏవిఁటండీ వినేది ? మన పెళ్ళయి మూడేళ్ళయింది. అప్పట్నించీ ఆమె గురించి వినలేక ఛస్తున్నాను. అసలు ఈ యింట్లో నాకున్న స్థానం ఏమిటో చెప్పండి ! మీకు రెండో పెళ్ళాన్నయినా... మీరు నాకు మొదటి మొగుడనే సంగతి మర్చిపోకండి !" లీల కంఠం రుద్ధమై పోగా అక్కడినుంచి వెళ్ళిపోయింది.

చైతన్య దాదాపు రాయిలా కూర్చుండి పోయాడు.

"లీల ఇంత బాధపడుతోందా ? తన ప్రవర్తన తనకే అసహ్యాన్ని కలిగిస్తోంది... నిజమే ఆమె మనసు గాయపడుతోందని తెలుసు.. తెలిసే చేస్తున్నాడిదంతా... నిజంగా తనీ పెళ్ళి చేసుకుని పొరపాటు చేశాడా ? లేదు. కస్తూరి ఆఖరి కోరిక తీర్చడానికి తను మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. తనకు పుట్టే బిడ్డ అనాథ కాకూడదన్న కస్తూరి కోరికమీద మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. కస్తూరిని మర్చిపోలేకపోయినా, లీలా తనకు కావాలి. లీలతో జీవితాంతం బ్రతకాలి. అదే... అదే... ఆ భయమే తన్ని కర్కశంగా మార్చేస్తోంది. తన నోటినుండి అనరాని మాటల్ని అనిపిస్తోంది. తను పాపాత్ముడు. కస్తూరి నట్లా పోగొట్టుకున్నాడు. లీల నిట్లా హింసిస్తున్నాడు. దీనికి ఇది మార్గం కాదేమోననిపిస్తోంది. ఏదో ఒకటి చేయాలి. తప్పదు."

★ ★ ★

రాత్రి పది గంటలు దాటింది.

చదువుతున్న పుస్తకం ముడిచి, లీలవైపు చూశాడు చైతన్య.

ఆమె అటు తిరిగి పడుకుంది, ప్రక్కన నాని నిద్రపోతున్నాడు.

"లీలా !" మెల్లగా, ఆప్యాయంగా పిలిచాడు.

"... ... ..."

"ఏయ్ ! నిన్నే... లైటాపి ఇట్లా రా !"

లీలకు దుఃఖం ముంచుకొచ్చింది.

"అరె ! ఎందుకు ?... ఎందుకేడుస్తున్నావ్ ? ప్లీజ్ ఊరుకో... నా తల్లివి కదూ... నా బంగారం కదూ..."

"మీ బంగారం వేరే ఉంది. నేనో గుదిబండను మీకు."

"ఛ... అట్లా ఎప్పుడైనా అన్నానా నేను?"

"వేరే అనాలా? మీ ప్రవర్తన చాలదూ?"

"లీలా... నీకు ఆవేశం ఎక్కువ. ఏదీ పూర్తిగా వినవు. అర్ధం చేసుకోవు."

"ఆవేశం కాదు, ఆవేదన. పెళ్ళయింది మొదలూ, ప్రతిక్షణం మీనుండి నాకు ఆశాభంగం ఎదురౌతోంది. సాధారణంగా లోకంలో రెండోపెళ్ళాన్ని ఎంతో అపురూపంగా చూసుకుంటారు. కాని మీరు ? కస్తూరిని మర్చిపోలేనప్పుడు పెళ్ళి ఎందుకు చేసుకున్నారు ? నా గొంతు కొయ్యడానికా ?"

"లేదు లీలా...నిన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడే చేసుకున్నాను. కస్తూరిని అంత త్వరగా మరచిపోయే ప్రేమకాదు మాది. సరే, ఆ విషయం ఏంచెప్పినా, నీదుఃఖం పెరుగుతుందని నాకు తెలుసు. అయితే, నా ప్రవర్తనకు కారణం అది కాదు..."

"ఏది ? ఇప్పటికైనా మీరు మనసు విప్పి చెప్పండి. లేదా మనం...మనం విడిపోకతప్పదు...

"లీలా !"

"అవును...నేనెంతో ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను. మీకు నాపై, నానిపై యేమాత్రం అభిమానం లేనప్పుడు ఇక్కడెందుకు ఉండడం ? విడిగాపోతే కొంతైనా మనశ్శాంతి!"

"లీలా...ప్లీజ్ కలలోనైనా అట్లాంటి ఆలోచన రానీయవద్దు. నిజంగా నేనెంతో దుర్మార్గుడిని. నిన్ను చాలా కష్టపెడుతున్నాను. నానిగాడ్ని దూరంగా ఉంచుతున్నాను...నిజమే...కానీ దానికి కారణం నా మనోదౌర్బల్యమే లీలా...నన్ను నమ్ము. అర్థం చేసుకో...నా ప్రేమలో ఏదో అపశ్రుతి ఉంది. నా ఆప్యాయతలో విషం ఉంది. అది ఎదుటి మనిషిని బ్రతుకనీయదు. నా కస్తూరిని అట్లాగే పోగొట్టుకున్నాను. ఆమెతో హాస్యానికైనా పొల్లు మాట్లాడలేదు. అయితే ఏమయింది ? నా ప్రేమ, ఆరాధన, అనురాగం ఆమెని దక్కించుకోలేక పోయాయి. అందుకే నాలో ఒక నమ్మకం ఏర్పడిపోయింది, నేను ద్వేషించిన వాళ్ళే నాకు దక్కుతారనే నమ్మకం. అందుకే మీపట్ల అలా ప్రవర్తిస్తున్నాను. నన్ను క్షమించు !"

ఆశ్చర్యంగా చూసింది చైతన్యవైపు. అతని నమ్మకానికి నవ్వొచ్చింది.

"మరి పాపను అభిమానిస్తున్నారే ? అప్పుడేమయిందీ నమ్మకం ?"

"అదో దూరంగా ఉందికదా ! రేపే పాప దగ్గరికోసారి వెళ్ళిచూసి రావాలి."

"మీరు మాట్లాడేదానికి అర్థం ఉందా ? ఇదేం సెంటిమెంటు ? పాప దగ్గరికి కాదు మీరు వెళ్ళవలసింది. ముందు సైక్రియాటిస్ట్ దగ్గరకు వెళ్ళండి. ఇన్నాళ్ళూ అర్థంలేని భయాలతో సంసారాన్ని నిస్సారవంతం చేసి పారేశారు."

"ఇకనుంచి అట్లా జరగదు లీలా ! ఈ సంగతి నీకు ఎప్పుడో చెప్పాల్సింది."

"కస్తూరి మరణంతో బాగా దెబ్బతిని ఇట్లాంటి ఊహలు...నా మాట విని రేపే సైక్రియాటిస్ట్ దగ్గరకెళ్ళండి."

"నేను పిచ్చివాణ్ణి కాదు లీలా !"

"ఇదీ ఒక రకం పిచ్చే! ఇప్పుడు తగ్గినా, రేపేదైనా చిన్న అవాంతరంవస్తే మళ్లీ అట్లా మారరనీ నమ్మకం ఏముంది ?"

"సరే... నీ ఇష్ట ప్రకారమే చేస్తాను."

"మరో సంగతి. పాపను మనింటికి తీసుకొచ్చేయండి. కస్తూరి పోయినంత మాత్రన ఆమె తల్లి లేనిదవకూడదు. మీతో పెళ్ళయిన నాటి నుండీ చెప్పాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను. మీ ప్రవర్తన వల్ల చెప్పలేకపోయాను."

"కానీ, వాళ్ళు పంపనంటున్నారు. నాకు ఇదొక సమస్యగా మారింది. అప్పట్లో మనసు విరక్తిగా ఉండి దాన్ని పెంచలేక వాళ్ళ కప్ప

STUDY DIRECTLY
B.A, B.Com, M.A
● ఏ విద్యార్హత అవసరము లేదు
● ఎంట్రెన్సు పరీక్ష లేదు
● 25 సం॥లు నిండిన వారు B.A/B.Com చదువుటకు అర్హులు
● 30 సం॥లు నిండిన వారు M.A చదువుటకు అర్హులు
● రికగ్నైజ్డ్ డిగ్రీ కనుక పై చదువులకు, ప్రమోషన్లకు, ఉద్యోగములకు ఉపయోగించును
పూర్తి వివరములు గల ప్రాస్పెక్టస్‌కై రు 5/-లు (M.O) పంపండి
VIJAYA INSTITUTE OF CORRESPONDENCE COURSES
LALITHA COLONY (DABA GARDEN)
VISAKHAPATNAM-20

ఫొటోగ్రఫీ, కలర్ ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగ్‌లను సరళమైన ఇంగ్లీషు, తమిళ భాషలలో మా గైడెన్సు ద్వారా నేర్చుకోండి.
ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :
Kalaimathi Nilayam (P)
Nanjai Thalaiyur-639204,
Periyar Dist., TAMILNADU.

దివ్య
పెన్నులు . బాల్‌పెన్నులు
జీవితకాలం నేస్తాలు
A JAI PRODUCT

చెప్పాను. అక్కడి నుండి పాపను తీసుకురావడం అంత తేలిగ్గా జరిగే పనికాదు వాళ్ళకు, నాపై కసి, కోపం. నా కులం వేరు కావడం వలన, అల వాట్లు వేరవుతాయని వారి నమ్మకం.''

''అది అర్థంలేని విషయం. ఎప్పుడో జరిగి పోయిన దానికి ద్వేషాలు, కోపాలు ఎందుకు ? మర్యాదగా పని జరగకపోతే, 'లా' ద్వారా ప్రయత్నిద్దాం.''

''మంచి సలహా... రేపే లాయర్ని సంప్రదిస్తాను.''

''లాయర్నే కాదు. డాక్టర్ని కూడా !''

''ఈ క్షణం నుంచీ నీ ఆనందం కోసం ఏమైనా చేస్తాను లీలా ! ప్రామిస్...''

★ ★ ★

''నువ్వా ? రా నాయనా!'' అందికస్తూరి తల్లి.

''లాయర్ నోటీస్ అందిందనుకుంటాను.'

''అందింది. బాబూ ! మా మీద నీకెందు కింత కక్ష?''

''నాకా ? చాలా పొరపాటు. అలాంటి వన్నీ మీకే... కస్తూరి నేను ప్రేమించుకున్న పాపానికి ఎన్ని మాటలన్నారు ?మర్చిపోయారా?''

''అవి ఇప్పుడు అప్రస్తుతం. మర్చిపో చైతన్యా !'' అన్నాడు కస్తూరి తండ్రి.

''ఎట్లా మర్చిపోను ? కస్తూరి పోవడం మర్చిపోనా ?''

''అవును. అది పోవడం నీ కెంత బాధను కలిగిస్తోందో, మాకూ అంతే. అది కాదనే హక్కు నీకు లేదు. మాది కన్నకడుపు... ఒక్క గానొక్క కూతురు దిక్కులేని దానిలా... తలుచు కుంటే కడుపు తరుక్కుపోతోంది. కానీ, ఏం చెయ్యగలం? ది పోయిందన్న బాధలో ఏవేవో అన్నాం... గతాన్ని ఇప్పుడు తవ్వకు... ప్రస్తుత విషయంలోకిరా !''

''సరే... నా పాపను నాతో పంపండి రచ్చ కెక్కడం నా కిష్టం లేదు.''

''అందుకేనా లాయర్ నోటీస్ పంపావు ?'' అన్నది కస్తూరి తల్లి.

''ఏం చెయ్యను? గత్యంతరంలేక చెయ్యాల్సి వచ్చింది.

''ఒక్క విషయం... ముందు అట్లా కూర్చో... నువ్వెళ్ళి అతనికి కాస్త కాఫీపట్టుకురా పో !'' అన్నాడు కస్తూరి తండ్రి.

లోపలికెళ్ళింది ఆమె.

''బాబూ ! చైతన్యా... నా మాటలు సాంతం విను, ఈ ముసలివాళ్ళ మనసును కాస్త అర్థం చేసుకో. కస్తూరి మాకు చెప్పకుండా నీతో అట్లా వెళ్ళిపోవడంతో కృంగిపోయాము. ఆ దుఃఖం, ఆక్రోశం నీకు చెప్పినా అర్థం కాదు. అది చాలదన్నట్లు పూర్తిగా లోకం విడిచి వెళ్ళి పోయింది. ఒక విధంగా బతికి ఉన్న శవాలం బాబూ మేము. పాపలో కస్తూరిని చూసుకుని మురిసిపోతున్నాము. పాప మా ప్రాణమైపోయింది బాబూ ! దాన్ని దగ్గరకు తీశాక కులాలు, మతాలు అర్థం లేనివని తెలిసింది. పాప ఒక్క క్షణం కనిపించకపోతే మా మతులు గతులు తప్పుతాయి. ఈ వయసులో మా ఆశ, ఊపిరి, ఆనందం అన్నీ పాపే ! అందుకే నీతో పంపడానికి ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తున్నాం. కానీ నువ్వు 'లా' దాకా పోయావు. నిజమే 'లా' ప్రకారం ఆలోచిస్తే పాప నీదే. అది తిరుగులేని న్యాయం. కానీ... కానీ...మానవతా దృష్టితో కాస్త ఆలోచించు. రోజుల గుడ్డుని గుండెల కద్దుకుని పెంచాము. ఇంకొక విషయం. పాప మమ్మల్ని విడిచి ఉండ గలదా ? దాన్ని విడిచి మేం బతగ్గలమా ? ఆలోచించు బాబూ !''

చైతన్య ఆలోచించసాగాడు.

వంటింట్లోంచి కస్తూరి తల్లి వచ్చింది కాఫీ కప్పుతో. ఆమె వెనగ్గా చీర చాటుచేసుకుని పాప వచ్చింది. కాఫీ చైతన్య కిస్తుంటే బెరుగ్గా అతనివైపు తొంగిచూస్తోంది.

''పాపా! రా!'' అన్నాడు చైతన్య.

రాలేదు. మళ్ళీ పిలిచాడు.

బెరుకుగా దగ్గరకొచ్చింది. ఆరేళ్ళ పాప కాస్త పెరిగి చక్రాల్లాంటి కళ్ళతో కాస్త కస్తూరి పోలికలతో ఉంది. తను తెచ్చిన బొమ్మలు, బిస్కట్ పాకెట్స్ ఇచ్చాడు. సంశయిస్తూనే తీసుకుంది.

''పాపా నేను... నీకేమౌతానమ్మా ?''

మాట్లాడలేదు.

''చెప్పు...చెప్పమ్మా!'' అన్నాడు దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంటూ.

''నాన్న !'' అంది.

''గుడ్ ... మరీ ... మీ అమ్మ ... కొత్త అమ్మన్నమాట... నిన్ను తీసుకురమ్మంది...మరీ ... అక్కడ నీకో బుల్లి తమ్ముడున్నాడు ... ఎంచక్కా ముద్దుస్తాడు... నీతో ఆడుకుంటా డట! మరి అక్కడి కెళ్దాం వస్తావా?''

పాప అతని ముఖంలోకి చూసింది,

''తమ్ముడా బుల్లితమ్ముడా?'' అన్నది ఏదో ఆలోచిస్తూ.

''అవును తల్లీ...అక్కను తీసుకురానాన్నా! అన్నాడు వెళ్దామా ?'' అన్నాడు ఆత్రంగా.

''ఊఁ'' అంది ఉత్సాహపడుతూ.

''పాప ఒప్పుకుంది. నన్ను క్షమించండి తీసుకెళ్తున్నందుకు.''

''ఏమిటిది ? మీరైనా చెప్పరేమండీ ! తీసుకెళ్ళవద్దని, అది లేకపోతే ఎట్లాగండీ ?'' అన్నది కస్తూరి తల్లి.

''నేను చెప్పవలసినవన్నీ చెప్పాను. నువ్వు దాని బట్టలన్నీ సర్దేయ్...అంతే'' అన్నాడాయన నిర్లిప్తంగా.

ఆమె కళ్ళనీళ్ళు కారుస్తూనే వైరు బుట్టలో పాపబట్టలు, బొమ్మలు సర్ది తెచ్చింది.

పాపను ఎత్తుకుని, వైరుబుట్ట తీసుకుని, వాళ్ళిద్దరివంకా చూసి తప్పుచేసినవాడిలా తల దించుకుని ''వస్తానండీ...నన్ను...క్షమించండి'' గొణిగాడు.

కస్తూరి తల్లికి దుఃఖం పెల్లుబికింది.

''నువ్వెంతటి కఠినాత్ముడివి చైతన్యా ! అసలు దాన్ని నా చేతుల్లో ఎందుకుపెట్టావు ? ఇట్లా మాపై కక్ష తీర్చుకున్నావ్ కదూ ! ఇన్నాళ్ళూ పెంచిన మమకారంతో చావమని శపిస్తున్నావు కదూ !''

చైతన్య బదులు చెప్పలేదు. అతని మనసు భారమైంది. అయినా పెదవి కదిపినందువల్ల ప్రయోజనం లేదని ఊరుకున్నాడు. వీధిగుమ్మం దాటి మెట్లు దిగుతున్నాడు.

''పాపా ! వెళ్తున్నావా తల్లీ! నీకీ అమ్మమ్మతో పని అయిపోయిందిటే'' అన్నది శోకభారంతో.

తండ్రి చంకలో ఉన్నా పాప కళ్ళన్నీ అమ్మమ్మమీదే ఉన్నాయి. ఆమె ఏడుస్తుంటే బిక్కమొహంతో తండ్రినీ, ఆమెనీ మార్చిమార్చి చూస్తోంది. ఆమె పిలుపుతో ఒక్కసారిగా చైతన్య నుంచి గుంజుకుని విడిపించుకుంది. పరుగున వెళ్ళి ఆవిడ ఒడిలోదూరి ''అమ్మమ్మా! నేను వెళ్ళనే ! నాన్నతో చెప్పు !'' అన్నది తనూ బావురుమంటూ.

చైతన్య దిగ్భ్రాంతి చెందాడు. పాపకు తనతో రావడం ఇష్టంలేదన్న సంగతి గ్రహించి నిశ్చేష్టుడయ్యాడు.

కాస్సేపటికి తేరుకుని, చేతిలోని బుట్ట గడపమీదుంచి, ''పాప మీదగ్గరే ఉంటుంది. నాకూ మానవత్వం ఉంది... వస్తాను'' అంటూ మెట్లుదిగి గబగబా కదిలిపోయాడు. □

ఫ్లుకోమాట్

కడివెడుపాలను కలుషితం చేయటానికి ఒక చుక్క విషం చాలు– అనేది పాతబడుతున్నది. ఈనాటి పరిస్థితులల్లో – ఒక తొట్టి మంచినీటిని విషపూరితం చేయటానికి ఒక చుక్క పెట్రోలుచాలు అంటే సరిపోతుంది. అందుకని మంచినీటిలో పెట్రోలు కాలుష్యాన్ని గుర్తించేందుకు పశ్చిమ జర్మనీలోని ఫ్లుకోమాట్ అనే పరికరాన్ని తయారుచేశారు. దీనిని నీటికి 50 సెం.మీ. ఎత్తున అమరుస్తారు. దీనిలో ఒక ఎలక్ట్రానిక్ బాక్స్, ఒక యాంత్రిక హస్తం ఉంటాయి. నీరు కలుషితమయినపుడు వెంటనే అలారం మ్రోగి అప్రమత్తులను చేస్తుంది. ఫ్యాక్టరీ లలో ఉపయోగం కోసం దీనిని ప్రత్యేకంగా రూపొందించారు.

(గ్లోబల్)